


# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 01 ఏప్రిల్ 2026

4 పేజీలు





### జాతీయ రహదారులు భూసేకరణ

## నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్






తిరుపతి, మార్చి 31,మనం న్యూస్ : ,జాతీయ రహదారులు పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మంది రంలో జాతీయ రహదారులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటి పాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, గీతాంజలి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, చెన్నై నేషనల్ హైవే పి డి రవీంద్రనాథ్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు ,సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్వర్ణరథంపై శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామి కటాక్షం

తిరుమల, మార్చి 31,మనం న్యూస్:తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్స వాల్లో భాగంగా రెండవరోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణరథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు.ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 10 గంటల నడుమ అత్యంత వైభవంగా సాగిన స్వర్ణరథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని గోవిందనామాలు జపిస్తూ రథాన్ని లాగారు.స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో, సమస్తధా న్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు..



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్

తిరుమల, మార్చి 31,మనం న్యూస్: తిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచం ద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలి కారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఎస్.అబ్దుల్ నజీర్ వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసా దాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారికి స్నపన తిరుమంజనం

- ఏప్రిల్ 1న పౌర్ణమి గరుడసేవ రద్దు



తిరుమల, మార్చి 31,మనం న్యూస్:తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవా లలో భాగంగా రెండవ రోజైన మంగళవారం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఏప్రిల్ 1న పౌర్ణమి గరుడసేవ రద్దుశ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 1వ తేదీన పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.శ్రీవారి వార్షిక వసంతోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమి గరుడసేవ రద్దయింది. ఈ విషయాన్ని భక్తులు గమనించగలరు.

## రాములోరి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ దంపతులు.



కలికిరి మార్చి 31 మనం న్యూస్ :కలికిరి మండలం పత్తేగడ గ్రామం పాళెం లోని రాముల వారి ఆలయంలో గ్రామ ప్రజలు మంగళవారం శ్రీ సీతా రాములు వారికి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, వారి సతీమణి నల్లారి తనూజా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే దంపతుల కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు భక్తి శ్రద్దలతో రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సనాతన భారతీయ సంస్కృతి లో ప్రతి ఒక్కరికీ శ్రీ రామచంద్ర మూర్తి ఆదర్శ ప్రాయుడని తెలిపారు. ధర్మ పరిరక్షణకు, ఇచ్చిన మాటకు కట్టుబడి న మహనీయుడు శ్రీ రాముడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి శ్రీనివాసులు, కొండయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజనుల భూములకు రక్షణ కల్పించండి.




తొట్టంబేడు, మార్చి 31,మనం న్యూస్. మండలంలోని పూడి గ్రామంలో ఎస్టీల భూములకు పెత్తందారుల నుంచి రక్షణ కల్పించాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్ డిమాండ్ చేశారు. ఆక్రమిత భూమిలో ఎస్టీలు ఏపీ గిరిజన సంఘం, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘంతో కలిసి మంగళవారం కొబ్బరి చెట్లు నాటారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న 30 గిరిజన(ఎరుకల) కుటుంబాలకు 1987లో డీకేటీ పట్టాలు ఆ క్రమలోనే కంపా రాజమ్మకు 2.78 ఎకరాలు భూమి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆమె మరణా నంతరం రెండవ కుమారుడు కంపా గోపాల్ 38 ఏళ్ళుగా ఆ భూమిలో వరి, మినుములు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. అయితే అదే గ్రామానికి చెందిన పముజుల నరసింహులు నాయుడు, పముజుల మాధవుల నాయుడు, జి.ర త్నయ్య నాయుడులు గోపాల్ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారని మండిపడ్డారు. 2023లో రెవెన్యూ_ పోలీసులు సమక్షంలో భూములను సర్వే చేసి గిరిజనులకు స్వాధీన పరిచినప్పటికీ భూమిలోకి రానివ్వకుండా పెత్తందారులు అడ్డుకుంటున్నారని వాపోయారు. ప్రతిఘటనలో భాగంగా ఆక్రమిత భూమిలో కొబ్బరి చెట్లు నాటినట్లు వివరించారు. రెవెన్యూ అధికారులు గోపాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు గంధం మణి, అంగేరి పుల్లయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- సమగ్ర శిక్ష, పీఎం శ్రీ పథకాల కింద ఏపికి భారీగా నిధుల కేటాయింపులు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడి
- లోక్ సభలో 'సమగ్ర శిక్ష', 'పీఎం శ్రీ' పథకాల ద్వారా ఏపీకి అందిన నిధుల వివరాలనడిగిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సానుకూలంగా స్పందించిన భారత ప్రభుత్వం ,లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి



(చిత్తూరు) మార్చి 31: ప్రభుత్వ బడుల బలోపేతమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ముఖ్యంగా ఎస్సీ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వంసమగ్ర శిక్ష, పీఎం శ్రీ పథకాల కింద ఆంధ్రప్రదేశ్కు భారీగా నిధులను కేటాయిస్తోందన్నారు .న్యూ ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. ఏపి హక్కులు, ప్రయోజనాల సాధన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు.ఇందులో భాగంగా ఆయన ,లోక్ సభలో గత ఐదేళ్లలో 'సమగ్ర శిక్ష' మరియు 'పీఎం శ్రీ' పథకాల ద్వారా ఏపీకి అందిన నిధుల వివరాలనుడిగారు. దీనికి తక్షణం స్పందించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి మంత్రి జయంత్ చౌదరి.., లిఖితపూర్వక సమాధానమిచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యా అభివృద్ధికి సమగ్ర శిక్షా పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఏటా నిధులను కేటాయిస్తోందని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరం: ఏపీకి రూ. 1732.93 కోట్లు ఆమోదించగా,ఇప్పటివరకు రూ. 1240.11 కోట్లు విడుదలచేసినట్లు వెల్లడించారు. 2025-26 (జనవరి 30 వరకు): రూ. 1407.72 కోట్లు ఆమోదం పొంది, రూ. 698.72 కోట్లు విడుదలయ్యాయన్నారు.గత మూడేళ్లలో (2021-24) సగటున ఏడాదికి రూ. 1300 కోట్ల నుంచి రూ. 1700 కోట్ల వరకు నిధులు మంజూరవుతూ వస్తున్నాయని తెలియజేశారు.దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో నూ..,'పీఎం శ్రీ' పథకాన్ని అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,2024-25 సంవత్సరానికి గాను, ఏపీలో ఈ పథకం కింద రూ. 469.43 కోట్ల నిధుల వ్యయానికి ఆమోదం తెలపగా, రూ. 294.12 కోట్లు విడుదలయ్యాయని , అదేవిధంగా 2025-26 సంవత్సరానికి గాను ప్రస్తుత ఏడాదికి రూ. 386.1 కోట్లు ఆమోదం పొందగా, ప్రాథమికంగా రూ. 44.39 కోట్ల నిధులను విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి అందించిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు ఆయన అన్నారు. కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉందనీ.., 2024-25 నాటికి ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 39.43 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. వీరిలో ఎస్సీ విద్యార్థులు 9.93 లక్షల మంది (సుమారు 25%) ఉన్నారనీ..,ఈ ప్రత్యేక పాఠశాలల్లో 2024-25లో మొత్తం 4,91,452 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, అందులో 1,52,133 మంది ఎస్సీ విద్యార్థులు ఉన్నట్లు నివేదిక వెల్లడించిందనీ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.



## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి సేవలో తెలంగాణ గవర్నర్ దంపతులు

రామచంద్రాపురం: రామచంద్రాపురం మండలం, సి రామాపురం సమీపంలోని శ్రీ బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమంలో పూజలందుకుంటున్న శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి సేవలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల దంపతులు పాల్గొన్నారు. ఆశ్రమానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు నిర్వాహకులు అపూర్వ స్వాగతం పలికారు.వేదమంత్రాలు మధ్య స్వామి వారి ఆలయానికి తీసుకుని వెళ్లి దర్శన భాగ్యం కల్పించారు.ఆశ్రమ ఆచారం ప్రకారం గవర్నర్ దంపతులకు స్వామి వారి శేష వస్త్రాలు సమర్పించి,పూలమాలలు వేసి సత్కరించారు.శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. అర్చకులు ఆశీర్వాదం చేసారు. అనంతరం బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గురువానంద గురూజీ కుటీరంలోకి వెళ్లి ఆశీర్వాదాలు పొందారు. గురూజీ గవర్నర్ దంపతులను ప్రత్యేకంగా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఆధ్యాత్మికత ఉట్టిపడుతున్న శ్రీ బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమాన్ని ఇక్కడ ఉన్న శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారిని దర్శించడం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆశ్రమం ఉండటం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సమీపంలో ఆశ్రమం నెలకొల్పటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రాజేష్, ఆశిష్ మెహతా, శాంతి లాల్, రాంప్రకాష్, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు దేశవ్యాప్తంగా నంబర్ 1 స్థానం రావడం ఆనందదాయకం



పూతలపట్టు ఐరాల మార్చి 31 మనం న్యూస్: పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు దేశవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానం రావడం ఆనందదాయకమని ఉమ్మడి చిత్తూరుజిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శిఉ చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా ర్యాంకింగ్స్ లో 24వ స్థానంనుంచి 1వ స్థానానికి ఎదగడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు. ముఖ్యంగా, 10,000 మందికి పైగా ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడం, గ్రామ పంచాయతీలకు స్వయం స్వాతంత్ర్యం కల్పించడం వంటి చర్యలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చాయని వివరించారు.అదేవిధంగా, ఒక్క రోజులో 13,326 గ్రామ సభలు నిర్వహించడం ప్రపంచ రికార్డుగా నిలిచిందని, గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ఇది కీలక అడుగని చెప్పారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మౌలిక సదుపాయాల వేగవంతమైన అమలు వల్ల గ్రామీణ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృఢమైన నాయకత్వంలో ఈ మార్పులు సాధ్యమయ్యాయని, ఇది కేవలం ర్యాంక్ మార్పు మాత్రమే కాకుండా గ్రామాల్లో నిజమైన మార్పు, పారదర్శక పాలన, ప్రజల పాలన, అభివృద్ధి వేగం పెరిగిన దానికి నిదర్శనమని ఏపీ శివయ్య స్పష్టం చేశారు.

## అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం సందర్భంగా తత్వమసి సేవా సమితి ఆధ్వర్యంలో పడిపూజ, అన్నప్రసాద వితరణ




శ్రీకాళహస్తి,మార్చి 31,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే శబరిమల శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి వారి జన్మదినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శబరిమల అయ్యప్ప స్వామి వారి తత్వమసి సేవా సమితి ఆధ్వర్యంలో ఫైర్ స్టేషన్ సమీపంలోని శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఈ వేడుకలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు విశేష 'పడిపూజ' నిర్వహించబడుతుంది. స్వామి వారి 18 పవిత్ర మెట్ల ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా పుష్పాలు, సుగంధ ద్రవ్యాలతో అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అలాగే "స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణతో భక్తులకు భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో అయ్యప్ప భక్తులు, స్వాములు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమితి సభ్యులు కోరడమైంది.

## ఫిజిక్స్ విద్యార్థుల విజ్ఞాన పర్యటన



పుత్తూరు మార్చి 31 మనం న్యూస్: విద్యార్థుల అభ్యాసంలో తరగతి గది బోధన మాత్రమే కాకుండా క్షేత్ర పర్యటనలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని డాక్టర్ జి సురేష్ బాబు అన్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులోని ఫిజిక్స్ విభాగం వారు మంగళవారం విజ్ఞాన పర్యటనలో భాగంగా కల్యాణపురంలోని హెరిటేజ్ పాలసీతలీకరణ కేంద్రాన్ని సందర్శించారు... ఈ సందర్భంగా ఫిజిక్స్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జి సురేష్ బాబు మాట్లాడుతూ విజ్ఞాన క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని ఇవ్వటమే కాకుండా పాఠ్యాంశాలపై లోతైన అవగాహన కలిగిస్తాయని తెలిపారు. హెరిటేజ్ పాలశీతలీకరణ కేంద్రంలో పనిచేసేటటువంటి నిపుణులు వివిధ రకాలైనటువంటి పరికరాలు పనిచేసే విధానాన్ని వివరించారు.35 డిగ్రీల ఉష్ణోగ్రత నుంచి 4 డిగ్రీ లకు తగ్గించే పద్ధతిని వివరించారు.. వివిధ రకాల పాల నాణ్యతను పరీక్షించే యంత్రాల పనితీరును విశదపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. సురేష్ బాబు, డాక్టర్ ఏ. సుజలస్వప్న స్మిత, డాక్టర్ టి. రఘురామన్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య లేకున్నా చూడాలి ఎంపీపీ అక్కసాని భాస్కర్ రెడ్డి



పుంగనూరు మార్చి 31 మనం న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సమస్య లేకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి అక్కిసాని భాస్కర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల సమావేశాన్ని ఎంపిడివో అప్పాజి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో నీటి సమస్య లేకుండ చూడాలన్నారు. సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి ఎంపీటీసీలు, సర్పంచ్ లు నివేదికలు అందజేయాలని , వాటిని ఎమ్మెల్యేకు పంపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ డబ్ల్యూఎస్ జెఈ చందన మాట్లాడుతూ సమస్య ఉన్న ప్రాంతాలను తెలిపితే తక్షణమే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలపై ఎంఈవో నటరాజారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నాడు-నేడు పనులు విద్యార్థుల సంఖ్యను బట్టి మంజూరు జరుగుతుందని, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎంపిడివో అప్పాజి, తహాశీల్దార్ రాము, ఈవోపీఆర్ డి నారాయణ, మండల ఉపాధ్యక్షులు సరోజమ్మ, ఈశ్వరమ్మ, కో ఆప్షన్ మెంబరు బాబ్ జాన్ తో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీరప్ప చెరువు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్!

- ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలి:!



పూతలపట్టు ఐరాల మార్చి 31 మనం న్యూస్:ఐరాలమండలం బీరప్ప చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నో మంగళవారం జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ తనిఖీ చేశారు పాఠశాల లను సందర్శించారు అభివృద్ధి పనులపై దృష్టి సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారుఈ సందర్భంగా స్కూల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థుల కోసం కొత్తగా నిర్మిస్తున్న డైనింగ్ హాల్ పనులను పరిశీలించి, పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న నిధులను సమర్థంగా వినియోగించాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు గల్లాకలెక్టర్ సందర్శనతో స్కూల్ అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల సాధన కోసం రాజీలేని పోరాటం

- మదనపల్లె రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సాకే శైలజానాథ్, నిస్సార్ అహమ్మద్ స్పష్టం






మదనపల్లి, మార్చి 31,మనం న్యూస్ : కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవనాడి అని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత సాకే శైలజానాథ్, మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. మంగళవారం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై మదనపల్లె ప్యారడైజ్ ఫంక్షన్ హాల్లో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్య అతిథిగా విచ్చేసారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్, రాజంపేట ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గం నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి, మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు ఇక్బల్ అహమ్మద్, ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు హాజరైనారు. ముందుగా నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఆవశ్యకతను వివరించారు. వారు మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వం సాగు నీరంటే పట్టింపు లేదని, వ్యవసాయం అంటే దండగ అన్న భావనలో ఉన్నారన్నారని విమర్శలు గుప్పించారు. స్వప్రయోజనాలు తప్ప రైతాంగానికి మేలు చేసే ప్రజా సమస్యలపై మాట్లాడలేని స్థితిలో ముఖ్యమంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల కోసం, కృష్ణా పరివాహక ప్రాంత ప్రయోజనాల కోసం వైఎస్సార్సీపీ తీవ్ర పోరాటం చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో ఆంధ్ర సిఎం చంద్రబాబు నాయుడు కుమ్మక్కై ప్రాజెక్టును ఆపేయడం దారుణమన్నారు. రాయలసీమ లిఫ్ట్ వల్ల వచ్చే 22 టీఎంసీలతో ఏం లాభమని ఇరిగేషన్ మంత్రి మాట్లాడడం దారుణమన్నారు. హంద్రీ-నీవా నుంచి గాలేరు-నగరికి ఉన్న లింక్ కెనాల్ కూడా పూర్తి చేయడం లేదని విమర్శలు గుప్పించారు. తమ భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసే రాయలసీమ వ్యతిరేక నిర్ణయాలను సహించబోమని, కలిసి వచ్చే పార్టీలతో పోరాటం చేస్తామని, పార్టీలకు అతీతంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కాణిపాకం పాలకమండలి!

- దళిత సత్రం ఆమోదానికి 50 లక్షల ప్రతిపాదన:!
- పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్



పూతలపట్టు కానిపాకం మార్చి 31 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలిపారు మంగళవారం కాణిపాకం నందు పాలకమండలి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మురళీమోహన్ పాల్గొన్నారు కార్యనిర్వాహన కార్యాలయం నందు సమావేశం జరిగింది పది విషయాలపై పాలకమండలే ఆమోదం తెలిపినట్లు ఆలయ ఈవో వెంచర్ కిషోర్ ఆలయ చైర్మన్ మణి నాయుడు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్యక్షత వహించిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు గ దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ మొదటిగా బంగారు రథం రథచక్రాలు ఎత్తు పెంచడానికి చర్చించి ఆమోదం తెలపడం జరిగింది, తరువాత దళిత సత్రం అంశంపై చర్చించి రెండు మరగధంభిక కళ్యాణమండపం నందు రెండు మండపాలన50 లక్షల రూపాయలు, 10 లక్షల రూపాయలు, మరమ్మతులకు ఇచ్చే విధంగా బోర్డ్ తీర్మానం చేయడం జరిగిందన్నారు 2026- 27 సంవత్సరం వార్షిక టెండర్లు ఆమోదించడానికి చర్చించడం జరిగింది, ఇంకా వివిధ ముఖ్య అంశాలపై సుదీర్ఘ చర్చలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నరేష్, శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం రెడ్డి, సతీష్, చంద్రకళ, అనసూయ, వసంత, సునీత, సంధ్యారాణి, డీఈఓ సాగర్ బాబు, ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపర్డెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ సమావేశానికి దుమ్మ కొట్టినరెవెన్యూ. హౌసింగ్. అధికారులు.

- సర్వ సభ సమావేశంలో సభ్యులకు సమాధానం చెప్పలేకపోయారు అధికారులు.
- నామమాత్రానికి సర్వసభ సమావేశం నిర్వహించారు





బంగారుపాళ్యం మార్చి 31 మనం న్యూస్. బంగారుపాలెం మండలంలోని మంగళవారం ఉదయం 11 గంటలకు సర్వసభ సమావేశం ఎంపీపీ అమరావతి. అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ అధికారులు. హౌసింగ్ అధికారులు దుమ్మా కొట్టారు. ఈ విషయంపై సభ్యులు సమావేశంలో అడగ్గా అధికారులు ఇదిగో వస్తారు అదిగో వస్తారు అని నామమాత్రానికి సమాధానం చెప్పారు. ఈ విషయంపై రెవిన్యూ అధికారులు హౌసింగ్ అధికారులు.ఎన్నో సమస్యలు ఉన్న ఒకటి కూడా పరిష్కారం చేయకుండా సమాధానం చెప్పలేకపోతున్నారు. ఆ సమస్యను పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని సభ్యులు వాపోయారు. అనంతరం హౌసింగ్ డిపార్ట్మెంట్లో కొంతమందికి కొన్ని సమస్యలు ఉన్నాయి ఆ సమస్యలు అడగాలని సర్వసభ సమావేశంలో సభ్యులు ఎంపీపీ అమరావతికి. జడ్పీటీసీ సోమశేఖర్ కు . వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డికి. వైస్ ఎంపీపీ టు జెకె జయ కుమార్. సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడుకు. ఎంపీడీవో మహేష్ కు. సభ్యులు తెలియజేశారు. సభ్యులు తెలిపారు. ఈ విషయాలు తెలుసుకొని అధికారులు మాత్రం కొంతమంది ధూమ కొనడం ఇదుగో వస్తున్న అధిగ వస్తాను అని మాటలు సాటేశారు. ఇందులో వెలుగు. ఉపాధి హామీ. పంచాయతీ రాజు పి ఆర్ ఓ. విద్యాశాఖ అధికారులు మాత్రం సక్రమంగా సమాధానం చెప్పారు.. మండలంలో మీరు సక్రమంగా పనిచేస్తున్నారని సభ్యులు తెలిపారు. అలాగే ఈ ఎంపీడీవో ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారో లేరో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.. ఈ విషయంపై మీడియా మిత్రులు సర్వసభ సమావేశంలో అధికారుల దృష్టికి కూడా తెలియజేశారు. ఈ సర్వసభ సమావేశంలో కొంతమంది సక్రమంగా సమాధానం చెప్పక మరి కొంతమంది సమాధానం చెప్పారని సభ్యులు వాపోయారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు ఎంపీటీసీలు. సర్పంచులు అధికారులు పాల్గొన్నారు

## టౌన్ బ్యాంక్ మహాజన సభ

శ్రీకాళహస్తి, మార్చి 31,మనం న్యూస్. శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ మహాజన సభ మంగళవారం నిర్వహించారు. సభలో బ్యాంక్ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. మహాజన సభ సందర్భముగా బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశీసులతో తమ పాలక మండలి చేపడుతున్న మంచి నిర్ణయాల ఫలితముగా బ్యాంకు అభివృద్ధికి వస్తోందన్నారు.ప్రస్తుతం లాభాల బాటలో పయనిస్తోందని ఈ విషయంలో సభ్యుల, ఖాతాదారుల సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు.ఎమ్మెల్యే సూచనలు,సలహాలతో బ్యాంకు ఆర్థిక స్థితిని మరింత బలోపేతము చేస్తామని తద్వారా సభ్యులకు అధిక డివిడెండు ఇచ్చే దిశగా నిర్ణయాలు తీసుకొంటామన్నారు. సభకు విచ్చేసి జయప్రదము చేసినందుకు సభ్యులకు,ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం లో బ్యాంకు వైస్ చైర్మన్ గోవర్ధన్ పాలకమండలి సభ్యులు మురళి, దొర బాబు, బాబు రెడ్డి, ఆర్ముగం, రాంబాబు, అనిల్ కుమార్, కవిత సీఈఓ ధనంజయులు, అకౌంటెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.



## కాణిపాకం దేవస్థాన నిత్య అన్నదాన ట్రస్ట్ కి 10,1, 116 రూపాయలు విరాళం



పూతలపట్టు కాణిపాకం మార్చి 31 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి కానిపాక వినాయక స్వామి దేవస్థానం నిత్య అన్నదాన ట్రస్ట్ కి మంగళవారం 10,1 ,116 రూపాయలు దాత విరాళంగా అందించారు దాత - శ్రీనివాసరావు, హిమబిందు విజయవాడ, వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో పండుగలా సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు



రేణిగుంట మనం ప్రతినిధి, మార్చి 31: రేణిగుంట పట్టణంలోని ప్రసిద్ధ గంగమ్మ తల్లి ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి.ఆధ్యాత్మిక పరిమళాలు, అభిమానుల కోలాహలం మధ్య పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.జన్మదినాన్ని పురస్కరించుకుని మల్లికార్జున రెడ్డి ఉదయమే స్థానిక గంగమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ అభివృద్ధిలో ఆయన పోషిస్తున్న క్రియాశీలక పాత్రను కొనియాడుతూ, అర్చక స్వాములు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు.మల్లికార్జున రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు రాజకీయ ప్రముఖులు, భక్తులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అభిమానులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి, పూలమాలలతో ముంచెత్తారు.ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఈ సందర్భంగా సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అభిమానులు, అనుచరులు భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ సందడి చేశారు.ఈ వేడుకల్లో మహబూబ్ బాషా, జ్యోతి నారాయణ, మునీర్, డిపి పుష్పనాధన్, చిన్నారెడ్డి, సాగర్, మురళి, ఎం.జి. రాజేష్, వి.ఆర్. రావణ్, గౌతమ్, శివాజీ, కన్నా రెడ్డి, రవి, అఫ్రోజ్, నవాబ్, సూరి, భాస్కర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పలమనేరు వసతి గృహమునందు గ్రేట్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు





బంగారు పాల్యం పలమనేర్ మార్చి 31 మనం న్యూస్: పలమనేరు లోని ఏపీ బాలికల వసతి గృహమునందు గ్రేడ్స్ ఎన్జీవో కలా సంస్కృతి తరపున స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శేషాద్రి చిత్తూరు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబెర్ మరియు కలసంస్కృతి సంస్థ సెక్రటరీ రేడ్డప్ప గారు సిద్ధారెడ్డి పలమనేరు వారు గురుకుల పాఠశాల బాలికలకు ఎండాకాలం లో తీసుకోవసిన జాగర్తలు లీవ్స్ లో ఇంటి దగ్గర తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియచేయశారు, విద్యాత్తినులకు రేడ్డప్ప . పాటలు పాడి ఉతేజ పరచడం జరిగింది. అల్లాగే సిద్ధారెడ్డి గారు భగవద్గీత గురించి చక్కగా ఫొటోలతో వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి మేడం స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు శేషాద్రి మా గురుకుల పాఠశాలకు విచ్చేసి విద్యార్థినిలకు మంచి విషయాలు తెలియ చేసి అవగాహన కల్పించారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, టీచర్స్ . పలువురుపాల్గొనడం

## చిత్తూరు కోర్టుకు హాజరైన బంగారుపాలెం టీడిపి నాయకులు.




బంగారుపాలెం మార్చి 31 మనం న్యూస్: చిత్తూరు కోర్టుకు హాజరైన బంగారుపాలెం మండల యువగళం పాదయాత్ర పోలీసు కేసులో ఉన్న తెలుగు తమ్ముళ్ల కు పూతలపట్టు నియోజకవర్గం MLA శ్రీ కలికిరి మురళీమోహన్ కోర్టు చాంబర్ నందు కలిసి టిడిపి పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల గెలుపుకు పాటుబడి, పార్టీ కోసం పోరాడి పోలీసులు పెట్టిన అక్రమ కేసుల లో ఉన్న పార్టీసీనియారిటీ, పార్టీలో స్థాయిని బట్టి కేసులలో ఉన్న వారికి ఒక సంవత్సరంలోపు ప్రభుత్వ నామినేటెడ్ పదవులకు , పార్టీ పదవులకు ఎంపిక చేసి పదవులు ఇప్పిస్తానని, సముచిత స్థానం కల్పించి తగిన ప్రాధాన్యత గౌరవం ఇస్తామని హామీ ఇచ్చారు .... అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం లో 2023 వ సంవత్సరంలో ఆనాడు శ్రీ నారా లోకేష్ బాబు గారు యువగళం పాదయాత్ర ను ఆపాలని నిర్వీర్యం చేయాలని ఆనాటి వైసిపి దుర్మార్గపు పరిపాలకులు చీకటి GO NO. 1 తెచ్చి పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగంతో కుట్రలు చేసి పాదయాత్రను ఆపాలని చూసినప్పుడు బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్ నాయుడు . చిత్తూరు కోర్టు చాంబర్ కు వచ్చి వీరికి సంఘీభావం తెలిపిన ప్రస్తుత బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షుడు NP ధరణి ప్రసాద్, ఈ కేసును వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది మురళీమోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు, సింగిల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, పట్టణ అధ్యక్షుడు రాధాకృష్ణ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, డైరెక్టర్ హరి ప్రసాద్, మంజునాథ్, తదితరులు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమం

▪ ఎంపీడీవో పురుషోత్తం అధ్యక్షతన



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 31:వెదురు కుప్పం మండలం కేంద్రంలో మంగళవారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) పై ఎంపీడీవో పురుషోత్తం, అధ్యక్షతన సర్పంచులకు, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు, లైన్ డిపార్ట్మెంట్లకు సంబంధించిన ఆఫీసర్లకు ఎంపీడీవో ఆఫీసు నందు ఒక్కరోజు ట్రైనింగ్ ప్రోగ్రాము నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించడానికి, వనరులను సద్వినియోగం చేయడానికి మరియు అభివృద్ధి ఫలాలు పొందడానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ఎంతగానో దోహదపడుతాయని, గ్రామపంచాయతీలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడానికి ఇవి ఉపయోగపడతాయని, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో గ్రామానికి, ప్రజల అభివృద్ధికి అవసరమైనవి, ప్రజల బాగోగులకు సంబంధించినవి తప్పనిసరిగా అమలు పరచవలసినవి అనే సమిష్టి భావనతో రూపొందించుకోవాలని తెలియజేసారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పిడిఓఎస్ కోదండరామిరెడ్డి, చిన్నబ్బరెడ్డి, బాబు శిక్షకులుగా వ్యవహరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవి, ఏపీఎం పరుశురామిరెడ్డి, ఏఈ పీఆర్ మధుసూధన్ రెడ్డి, ఏఈ ఆర్ డబ్ల్యూఎస్ గాయత్రి, సర్పంచులు, లైన్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిజిటల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలక్ష్మిదుర్గ బెయిల్ రద్దు చేయాలి!

▪ ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి. అంజయ్య డిమాండ్.



తిరుపతి మార్చి 31 మనం న్యూస్ : కాకినాడ డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో తప్పించుకొని తిరుగుతున్న ఏ.2 గా ఉన్న, మొదటి ముద్దాయి ఎమ్మెల్సీ అనంత బాబు భార్య లక్ష్మి దుర్గ పరారీలో ఉంటూ ఏపీ హైకోర్టును ముందస్తు బెయిల్ కోసం ఆశ్రయించడంతో నిరాకరించి కోర్టు మార్చి 16 నుండి 29 వరకు సెట్టు ముందు హాజరు కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నిన్నటి దినం రాజమండ్రి జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేయడం చూస్తుంటే మృతుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి తీరని అన్యాయం చేయడమేనని స్పష్టంగా అర్థం అవుతున్నది తక్షణం రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకొని లక్ష్మీ దుర్గ బ్రెయిన్ రద్దు చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి .అంజయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా సిట్ ద్వారా దర్యాప్తును వేగవంతం చేయించి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు ఆదేశాలు ఇవ్వాలని బాధితులు మరియు సాక్షులకు పూర్తి రక్షణ కల్పించి త్వరితగతిన ఈ కేసు ముగింపు పలకాలని కోరుతున్నాము అదేవిధంగా యావత్ దళిత ప్రజానీకం మృతుడు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి సంపూర్ణ న్యాయం జరుగుతుందని విశ్వాసంతో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాననీ తేలిపారు.

## తమ కుమారుడు నవోదయ పాఠశాలకు ఎంపికై నందున ఉపాధ్యాయుల బోధన అభినందనీయం

▪ విద్యార్థి తండ్రి పాఠశాలకు టేబుల్ బహుకరణ.




చౌడేపల్లి మార్చి 31 మనం న్యూస్: చౌడేపల్లి మండలం కోటూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి ఎగవింటి గురు కార్తీక్ ఇటీవల విడుదలైన నవోదయ పరీక్షలో అర్హత సాధించాడు అతని తండ్రి సురేష్ పాఠశాలకు టేబులు డొనేట్ చేయడం జరిగింది మండల విద్యాశాఖ అధికారి కేశవరెడ్డి తిరుమలమ్మ గురు కార్తీక్ ను అభినందించారు గతంలో పాఠశాలలో కేవలం ఐదు మంది మాత్రమే ఉపాధ్యాయులు ఉండేవారని కానీ ప్రభుత్వం ఇప్పుడు 9 మంది ఉపాధ్యాయులను కేటాయించడం జరిగిందని అందువల్ల విద్యార్థుల పట్ల ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోటూరు పాఠశాల అభ్యున్నతకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బళ్ళాపురం మురళి తెలియజేశారు గురు కార్తీక్ నవోదయ ఎంపిక పట్ల పలువురు గ్రామస్తులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్కే భాగ్యలక్ష్మి తేజస్విని బాబు రమేష్ షాహిన్ రమణమ్మ ఉషారాణి శివకుమార్ రమణా పాల్గొన్నారు

## దళితుల సమస్యలు పరిష్కరించాలి..

▪ అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం




సదుం మండలం సదుం పంచాయతీ పరిధిలోని యస్ యం పల్లిలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం తహసీల్దార్ ప్రమీల అధ్యక్షతన జరిగింది.ఈకార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గం sc, st మానిటరింగ్ కన్వీనర్ సీతాపతి పాల్గొన్నారు గ్రామంలో స్మశానం వాటిక, దారి సమస్య, తిరుపతి గంగమ్మ గుడి ఆక్రమణ రామాలయం గుడి కావాలని అందుకు స్థలం సర్వే చేయాలని,మురుగు నీటి కాల్వలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ మండల అధ్యక్షులు మల్లెల గిరి తెలిపారు. స్పందించిన mro త్వరలోనే సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు వీరితోపాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు సమస్యను విన్నవించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ,నాగరాజు,సర్పంచ్ ఉషారాణి,, అధికారులు ఆదినారాయణ, నరసింహులు,విశ్వనాథ్,షరీఫ్,ధనశేఖర్,కార్యదర్శి చలపతి,ABSK సహాయ కార్యదర్శి శ్రీరాములు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు లో అక్రమాలను సీఎం కి వివరించిన సుధాకర్ నాయుడు.

బుచ్చినాయుడుకండ్రిగ, మార్చి 31,మనం న్యూస్.రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో దళారులు అక్రమాలకు పాల్పడుతున్నారని, వ్యాపారులు కుమ్మకై రైతులకు నష్టం కలిగిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడుకి మండల టీడీపీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు వివరించారు. నారా చంద్రబాబునాయుడు ని కలిసి మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలుకు వినతిపత్రం సమర్పించారు.తిరుపతి జిల్లాలో వ్యవసాయ దిగుబడులు ఎకరాకు నాలుబై బస్తాల నుంచి 50 బస్తాలు వచ్చిందని అదేవిధంగా రేటు బాగా ఉన్న కారణంగా రైతుకు రూ.80,000 రూపాయల నుంచి లక్ష రూపాయలు దాకా ఎకరంకు వచ్చిందని ముఖ్యమంత్రి కి తెలిపారు. గత పది రోజులుగా వ్యాపారులు కుమ్మక్కై ఒక బస్తాకు రూ 150 నుంచి రూ 200 రూపాయల తగ్గింపు చేసి కొనుగోలు చేస్తున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ముఖ్యమంత్రి తప్పకుండా రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చేయూతనిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## వినాయక స్వామిని దర్శించుకున్న పిఫోర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్

▪ కుటుంబరావు

పూతలపట్టు కానిపాకం మార్చే 31 మనం న్యూస్

శ్రీ స్వయంభు వరసిద్ధి కాణిపాక వినాయక స్వామిని పిఫోర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు మంగళవారం స్వామిని దర్శించుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణాంధ్ర పి- 4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన డీఈఓ సాగర్ బాబు, ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, ఆలయ సూపర్డెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులకు నోచుకోని రాగిమానుపెంట రోడ్డు.



బంగారుపాలెం మార్చి 31. మనం న్యూస్: బంగారుపాలెం మండలం లో గల రాగిమానుపెంట ఆర్ అండ్ బి రోడ్ గత 5 సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోలేదు. ఈ సమస్యపై మండల జనరల్ బాడీ మీటింగ్ లో అనేక పర్యాయాలు పరిష్కారం కోసం అధికారులు విన్నవించినా అపరిస్కృతం గానే మిగిలిపోయింది. బంగారుపాళ్యం నుంచి గుండ్లకొండ వరకు మాత్రమే దాదాపు 1.5 కిలోమీటర్ దూరం సిమెంట్ రోడ్ వేయగలిగారు. ఇంకా సుమారు 5.5 కిలోమీటర్లు రహదారి చాలా గుంతల మయమై ప్రమాదాలకు తరచు కారణమవుతుంది. అక్కడ ఉన్నటువంటి 5 గ్రామ పంచాయతీలు ప్రజలతోపాటు తమిళనాడు గుడియాతం నుంచి కాణిపాకం వెళ్లే భక్తులు స్కూల్ కి వెళ్లే విద్యార్థులు కానీ చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపైన అనేక పర్యాయాలు జనరల్ బాడీ మీటింగ్ లో విన్నవించిన ఈ సమస్య సమస్యగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ దీన్ని ఈ ప్రభుత్వమైనా త్వరగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని రాగి మాను పెంట సర్పంచి శ్రీహరి మండల జనరల్ బాడీ మీటింగ్ లో మంగళవారం అధికారులకు తెలిపారు.

ఎగువ రాగిమానుపెంట దిగువ రాగిమానుపెంట లోని 30 సంవత్సరాల ముందు నిర్మించినటువంటి డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ కూడా పూర్తిగా అస్తవ్యస్తమైనది. త్రాగునీరు సరిగా పంపింగ్ చేయలేకపోతున్న కారణంగా వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరగా పరిష్కరించాలని సర్పంచ్ శ్రీహరి కోరారు.అదే విధంగా గత ఐదు సంవత్సరాలు కాలంలో మా గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించిన నాయకులు, పత్రికా ప్రతినిధులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి సిబ్బంది కి తన ధన్యవాదాలు రాగి మానుపెంట సర్పంచ్ శ్రీహరి తెలియజేశారు.

## ముక్కంటి ఆలయంపై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

▪ చాగణం శైలజ హెచ్చరిక*



శ్రీకాళహస్తి, మార్చి 31,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవాలయ పవిత్రతను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు చాగణం శైలజ హెచ్చరించారు. ఆలయ సిబ్బందిపై ఒక మహిళ చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సదరు మహిళ ఆలయానికి వచ్చిన సమయంలోని సీసీ టీవీ దృశ్యాలను అధికారులు పూర్తిగా పరిశీలించారని, ఆమె ఆరోపించినట్లు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు. ఎమ్మెల్యే బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి, ఆలయ ఈఓ వెంకటేశులు, ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. ఒక్క శివరాత్రి రోజే 1.28 లక్షల మంది భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారిని దర్శించుకున్నారని గుర్తుచేశారు. భక్తులకు ఏదైనా ఫిర్యాదు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు. భక్తులకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఆలయ పరిపాలనా భవనంలోని ఈఓ లేదా ఆలయ చైర్మన్ నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. తద్వారా బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. "దేవాలయం ప్రతిష్టను, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ప్రచారాలు చేయడం అత్యంత విచారకరం. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై పాలక మండలి తరపున కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం." అని చాగణం శైలజ పేర్కొన్నారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంపై అపవాదులు వేయవద్దని కోరారు.

## పొగాకు (గుట్కా) ఉత్పత్తులను అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన గుడిపాల పోలీసులు.



సుమారు రూ.5 లక్షల విలువ గల 24 గుట్కా సంచులు మరియు రూ.4 లక్షల విలువ గల ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు.మొత్తం స్వాధీనం విలువ రూ.9 లక్షలు.పొగాకు ఉత్పత్తులు లేదా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు – గుడిపాల ఎస్.ఐ. శ్రీ రామ్మోహన్.చిత్తూరు జిల్లా నందు జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, IPS గారి ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ శ్రీ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు గారి పర్యవేక్షణలో అక్రమ రవాణా మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది.ఈ చర్యలలో భాగంగా, నిన్నటి దినం అనగా 30-03-2026 తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో, గుడిపాల ఎస్.ఐ. శ్రీ రామ్మోహన్ గారు మరియు సిబ్బంది గుడిపాల మండలం పసుమంద క్రాస్ వద్ద వాహన తనిఖీ సమయంలో చిత్తూరు నుండి తమిళనాడు వైపు వెళ్తున్న ఒక ఆటో అనుమానాస్పదంగా పోలీసులను తప్పించుకొనుటకు ప్రయత్నించగా పోలీసులు వారిని చాకచక్యంగా పట్టుకొని ఆటో నందు తనిఖీ నిర్వహించగా అందులో 24 గుట్కా సంచులను గుర్తించి వెంటనే ఆటోలో ఉన్న ముగ్గిరిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగుతున్నది.ముద్దాయిల వివరాలు:1. కిరణ్, 2. మంజునాథ్, మరియు 3. సురేష్, వీరందరూ చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, బొమ్మసముద్రం గ్రామానికి చెందిన వారు. జిల్లా ప్రజలకు చిత్తూరు పోలీసులు విజ్ఞప్తి చేస్తూ, ఎలాంటి అక్రమ రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే చట్టవ్యతిరేక చర్యలను పూర్తిగా అరికట్టగలమని తెలిపారు.



## అసిస్టెంట్ మేనేజర్ హేమచంద్ర నాయుడు సేవలు అభినందనీయం

▪ మండల టిడిపి సీనియర్ నాయకుడు బాలాజీ నాయుడు

ఎస్ఆర్ పురం మర్చి 31 మనం న్యూస్...ఎస్ ఆర్ పురం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హేమచంద్ర నాయుడు సేవలు అభినందనీయం అని ఎస్ఆర్ పురం మండల టిడిపి సీనియర్ నాయకుడు బాలాజీ నాయుడు అన్నారు..మంగళవారం ఎస్ఆర్ పురం మండలం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హేమచంద్ర నాయుడు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..ఈ పదవి విరమణ కార్యక్రమానికి వివిధ బ్యాంకుల మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు బ్యాంక్ సిబ్బంది అందరూ కలిసి అసిస్టెంట్ మేనేజర్ హేమచంద్ర నాయుడు దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బల్ల దేవరాజుల నాయుడు, జనసేన మండల ఉపాధ్యక్షుడు చందు,కుప్పయ్య, మణి, సీసీ శివయ్య,డాక్టర్ శ్రీధర్ బాబు,గజేంద్ర గోపి మోహన్ నాయుడు, మాధవ నాయుడు,తిలక్ రెడ్డి, సంఘం మిత్రులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం అత్యంత పవిత్రమైనది.

▪ పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మార్చి 31 మనం న్యూస్.శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దలవాయి సురేష్ కుమార్ రెడ్డి కంచి సూరి పిలుపుమేరకు పీలేరు మండలం కాకులారంపల్లి గ్రామం ఇందిరమ్మ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికీ ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం సాంప్రదాయ బద్ధంగా శ్రీ కోదండరామ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో శ్రీరాముడు ధర్మం తప్పని దార్శనికుడు, మాట తప్పని మహనీయుడు, ఆదర్శమూర్తి శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర కళామండలి వారిచే లవకుశ నాటకం, శ్రీ చెన్నమల్లు గారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం తో పాటు సాంప్రదాయ నృత్యాలతో స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.

## కురవంక సర్పంచ్ చలపతికి చెక్ పవర్ పునరుద్ధరణ



మదనపల్లె, మార్చి 31,మనం న్యూస్: అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, కురవంక గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు గతంలో తాత్కాలికంగా నిలిపివేసిన చెక్ పవర్ అధికారాలను జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి తిరిగి పునరుద్ధరించారు.గతంలో పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నిధుల ఖర్చుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ రికార్డులు, బిల్లులు, వోచర్లను అధికారులకు సమర్పించారు.రికార్డుల వెరిఫికేషన్ లో 2021-22 నుండి 2024-25 వరకు ట్రాక్టర్ల అద్దె, డీజిల్ ఖర్చులు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన అన్ని రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలనలో నిధులన్నీ నిబంధనల ప్రకారమే ఖర్చు చేసినట్లు, రికార్డులన్నీ సక్రమంగా ఉన్నట్లు నిర్ధారించబడింది. రికార్డుల సమర్పణ, సంతృప్తికరమైన నివేదిక నేపథ్యంలో, నిలిపివేసిన చెక్ పవర్ అధికారాలను తక్షణమే పునరుద్ధరిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

దీనితో గ్రామ పంచాయతీలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులు తిరిగి వేగవంతం కానున్నాయి. నిబంధనల ప్రకారం పారదర్శకంగా పాలన కొనసాగిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు

## శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధుల బృందం

▪ పెట్టుబడి అవకాశాల పరిశీలన

శ్రీసిటీ, మార్చి 31, మనం న్యూస్ : రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన ఐదుగురు వ్యాపార ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. తైవాన్ నాన్-వోవెన్ ఫాబ్రిక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (టిఎన్ఎఫ్ఏ) సంస్థ చైర్మన్ షెల్లీ చియన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు.పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌలిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ తయారీరంగ పరిశ్రమలకు గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్ తో కలిసి ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని వారి దృష్టికి తెచ్చారు. వీరి పర్యటన చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది శ్రీసిటీ, తైవాన్ మధ్య ఆర్థిక, వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ప్రణాళికాబద్ధ అభివృద్ధి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రో-యాక్టివ్ దృక్పథాన్ని ప్రశంసించిన షెల్లీ చియన్, శ్రీసిటీ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అద్భుతమని కొనియాడారు. తమ పెట్టుబడులకు శ్రీసిటీ అనువైన కేంద్రంగా భావిస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటు కోసం తప్పక పరిశీలిస్తామని తెలిపారు. పర్యటనలో భాగంగా, తైవాన్ ప్రతినిధులు శ్రీసిటీ అధికారులతో పరస్పర చర్చలు జరిపారు. పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతుల విస్తరణ, ఇతర వ్యాపార అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను నేరుగా వీక్షించారు. తైవాన్ బృందంతో పాటు ఇన్వెస్ట్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి ప్రతినిధులు పర్యటనలో పాల్గొన్నారు..

# పేదల సొంతింటి కల ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారు

▪ మాజీ శాసన మండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు



శాంతిపురం మండలం మార్చి 31 మనం న్యూస్: రాష్ట్రంలో పేదల సొంతింటి కల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చారని మాజీ శాసన మండలి సభ్యులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు అన్నారు.మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.టిడ్కో గృహ సముదాయాలను విశాలమైన రహదారులు, మెరుగైన సౌకర్యాలతో లబ్దిదారులు వంటి సౌకర్యాలు కల్పనకు పెద్దపీట వేశారన్నారు. టౌన్ షిప్ మాదిరిగా టిడ్కో గృహ సముదాయలను అభివృద్ధి చేశారన్నారు. 2019 నాటికే టిడ్కో ఇళ్లన్నీ 90 శాతం పనుల పూర్తయ్యాయని, తరవాత వచ్చిన ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయడంలో విఫమయ్యారని మండిపడ్డారు.చివరికి కడపలో టిడ్కో ఇళ్లను సైతం పూర్తి చేయలేకపోయారని విరుచుకు పడ్డారు. కూటమి ప్రభుత్వం రాకతోనే పేదలకు టిడ్కో ఇళ్లు అప్పగించే పని చేపట్టామన్నారు. దేశంలో మొట్టమొదటిసారిగా పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తిగా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు 2014-19 మధ్య కాలంలో, ఎన్టీఆర్ ఇళ్లు, టిడ్కో ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. పేదల సొంతింటి కల టీడీపీ, కూటమి ప్రభుత్వాలతో సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారన్నారు.పేదలు ఇళ్లంటే ఏదో సాదాసీదాగా కాకుండా గౌరవ ప్రదంగా జీవనం సాగించేలా, అన్ని మౌలిక సదుపాయలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు టిడ్కో గృహ సముదాయాలను నిర్మించారన్నారు. విశాల రహదారులు, డివైడర్లతో గేటెడ్ కమ్యూనిటీలు,టౌన్ షిప్పులు మాదిరిగా టిడ్కో గృహ సముదాయాలను తీర్చిదిద్దారన్నారు.2019 ఎన్నికల తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ టిడ్కో గృహ సముదాయాలను గాలికొదిలేశారని విరుచుకుపడ్డారు. కమిషన్ల కోసం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. టిడ్కో గృహ సముదాయాల పేరుతో బ్యాంకుల తెచ్చిన రుణాలు దారి మళ్లించారు. దీంతో ఈ భారం లబ్ధిదారులపై పడిందన్నారు. అటు ఇళ్లు రాక ఇటు బ్యాంకుల నుంచి ఈఎంఐలు చెల్లించాలని ఒత్తిళ్లు రావడంతో లబ్ధిదారులు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. గృహ సముదాయాల్లో పనులు పూర్తి చేసి, సకల సౌకర్యాలతో లబ్ధిదారులకు ఇళ్లఆనాడు టిడ్కో ఇళ్లు ప్రారంభించింది సీఎం చంద్రబాబు అని, ఈనాడు వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసింది కూడా చంద్రబాబు అని అన్నారు. ఈ ఏడాది చివరికి మరో 4.5 లక్షల ఇళ్లను పేదలకు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 21 నెలలోనే ఇప్పటివరకు 5.5 లక్షల ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు

# మా ఎమ్మెల్యే పులివర్తి నాని.....గరీబుల నవాబు...!-

▪ సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు

▪ ఎమ్మెల్యే పులివర్తి నాని పనితీరుపై సర్వత్ర హర్షాతి హర్షాలు



చిన్నగొట్టిగల్లు మార్చి 31 మనం న్యూస్: మా ఎమ్మెల్యే పులివర్తి నాని పేదోళ్లకు సహాయం చేసే గొప్ప మనసున్న నవాబు అని సీఎం సహాయ నిధి లబ్ధిదారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని సీఎం సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాకరాపేటకు చెందిన మురళి మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రిపాలై వైద్యం ఖర్చులు కుటుంబాన్ని అప్పులు ఉబిలోకి నెట్టేయడం బాధాకరం అయినా గాని, సీఎం సహాయ నిధితో రూ.1,29014/ లను సహాయం చేయడం మా సంతోషానికి అవధులు లేకుండా ఉన్నాయన్నారు . గొప్ప గొప్పోలే అందుకొనే సీఎం సహాయనిదిని మా పేదోళ్ళకూడా సహాయం అందుతున్నదంటే అది కేవలం ఎమ్మెల్యే పులివర్తి నాని చలువతోనే అని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు.రంగన్నగారిగడ్డ లబ్ధిదారుడు శ్రీనివాసులు మాట్లాడుతూ అనారోగ్యం తో ఉన్న మాకు 40,350/రూ. లను సహాయం గా అందించినడం ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారం తోనే సాధ్యమైందన్నారు.ఇంతవరకు చంద్రగిరి నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే కూడా సీఎం సహాయ నిదితో ఇంత గా సహాయం అందించి ఉండరన్నారు .కష్టాలల్లో ఉన్నప్పుడు చేసిన సాయం కొండంత అండనిచ్చిందని తెలుపుతూ ఎమ్మెల్యే నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సేవలపై ప్రజలు కూటమి నాయకులు హర్షాతి హర్షాలను వ్యక్తం చేస్తుండడం విశేషం ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్,మదన్ మోహన్, మాజీ సర్పంచ్లు సుబ్రహ్మణ్యం సహదేవ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, జేడీ బాలాజీ, వెంకటరత్నం,రెడ్డప్ప రెడ్డి లోకనాథం, చంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో

# ఆకస్మిక తనిఖీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లి, మార్చి 31,మనం న్యూస్ : సీఎం చంద్రబాబు సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత వివరాలను తెలుసుకునేందుకు మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయమును ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పరీక్షించారు.. తాను విద్యార్థులతో కలిసి భోజనం చేశారు, అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, వసతులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం రుచికరంగా ఉండాలని సూచించారు... విద్యార్థులకు అవసరమైన 16 రోజులు కంపల్సరీ పోవాలి తరగతి గదులు స్టేజ్ నిర్మాణం, నీటి వసతి కోసం బోర్ వెల్ ను తక్షణం డ్రిల్లింగ్ చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యను అందించేందుకు ఎంతగానో శ్రమిస్తున్నారని, వారి ఆశయాలను కస్తూరిబా పాఠశాల సిబ్బంది నిర్వహించాలని గుర్తు చేశారు, కస్తూరిబా పాఠశాలలో ఆరో తరగతి ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు పద్మావతమ్మ, నారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ముని వెంకటమ్మ , సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న, ఎక్స్ ఎంపీపీ రెడ్డప్పరెడ్డి, ఎక్స్ జడ్పిటిసి వసంత మునిరత్నం, సుజాత, శ్రీపతి, మాజీ ఎంపీపీ మల్లికార్జున, బీసీ సెల్ సుధాకర్, ముస్తూర్ సర్పంచ్ రమణ, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నాయకులు కార్యకర్తల సమిష్టి కృషియే...జగనన్న గెలుపు

▪ బూత్ కన్వీనర్లే పార్టీకి విజయ సారధులు

▪ జీడీ నెల్లూరు నియోజక వర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి



ఎస్ ఆర్ పురం మర్చి 30 మనం న్యూస్...ఎస్ఆర్ పురం నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితోనే రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అధినేత జగనన్న గెలుపు అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమన్వయ కర్త కృపా లక్ష్మి అన్నారు సోమవారం ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ దీపిక కళ్యాణ మండపంలో గంగాధర నెల్లూరు పాలసముద్రం ఎస్ఆర్ పురం కార్వేటి నగరం పెనుమూరు వెదురు కుప్పం మండలాలకు సంబంధించి నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ బూత్ కన్వీనర్లతో సమీక్ష సమావేశ నిర్వహించారు..ఈ సందర్భంగా నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ కృపా లక్ష్మి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి మహిళలుపై అత్యాచారాలు, దళితులు, విద్యార్థులపై దాడులు ఎక్కువయ్యాయి .కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి స్థానిక ఎన్నికల తో పాటు, రాబోయే సాధారణ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది.బూత్ కన్వీనర్లే పార్టీకి విజయ సారధులు అన్నారు. పార్టీకి కష్టపడిన కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటా మన ప్రభుత్వ రాగానే ప్రతి ఒక్కరికి అండగా ఉంటా అని భరోసా ఇచ్చారు.అనంతరం రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కలతూరు నారాయణస్వామి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి యే రాజన్న బిడ్డ జగనన్న లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వంలో పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో

ఇంగ్లీష్ మీడియం స్కూల్ అభివృద్ధి పరిచారు.. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలను గత రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి ప్రతి ఇంట్లో ఏదో ఒక పథకం ద్వారా మహిళల ఖాతాలలో జమ చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆరు మండలాల మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు బూత్ కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రేణిగుంటలో కన్నుల పండువగా శ్రీరామ పట్టాభిషేకం

▪ భక్తిపారవశ్యంలో మునిగితేలిన భక్తులు



రేణిగుంట మనం ప్రతినిధి, మార్చి 31:రేణిగుంట పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం రాత్రి స్వామివారి పట్టాభిషేక మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం "జై శ్రీరామ్" నామస్మరణతో మారుమోగిపోయింది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం నుంచే స్వామివారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు.సాయంత్రం 7:00 గంటలకు ఉత్సవ మూర్తులకు పవిత్ర జలాలతో, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, శాస్త్రోక్తంగా పట్టాభిషేక మహోత్సవాన్ని జరిపించారు.లోక కల్యాణం కోసం జరిగిన ఈ ఘట్టాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు.ఈ సందర్భంగా కార్యక్రమ పట్టాభిషేకం నిర్వాహకులు మురుగేష్ మాట్లాడుతూ, రేణిగుంట పరిసర ప్రాంతాల్లో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఏకైక శ్రీరామ మందిరం ఇదేనని పేర్కొన్నారు.శ్రీరాముడి ఆశీస్సులు అందరికీ కలగాలని, ఈ నవరాత్రి ఉత్సవాల్లో భాగస్వాములు కావడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఆలయ ధర్మకర్తల పర్యవేక్షణలో అత్యంత క్రమశిక్షణతో జరిగింది. ఈ కార్యక్రమం బాలయ్య ధర్మకర్త మునిరాజా, కె.ఎస్. పురుషోత్తమన్, రాజేంద్ర, మల్లీ, పెరుమాళ్ నాదర్, ఎమ్. రామచంద్రారెడ్డి,తదితర ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో పట్టాభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ఏర్పాట్లు చేశారు. రేణిగుంటలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియడంతో ఈ పట్టాభిషేక మహోత్సవం ఒక కన్నుల పండుగగా నిలిచిపోయింది.